Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 153 | మంగళవారం 18 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50



## చిన్నశేష వాహనంపై అమ్మవారి అభయం

### తిరుచానూరు శ్రీపద్మావతీ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తిరుచానూరు, సూర్య వాస్తవం:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల మొదటిరోజైన సోమవారం రాత్రి శ్రీ పద్మావతి అమ్మవారు పరమ వాసుదేవుడుఅలంకారంలో చిన్నశేష వాహనంపై అభయమిచ్చారు. మొదటి వాహనం చిన్నశేషుడు. చిన్నశేష వాహనంపై అమ్మవారు జీవకోటిని ఉద్ధరించే లోకమాతగా దర్శనమిస్తారు. శేషభూతమైన ఈ ప్రపంచం సిరులతల్లి రక్షణలో సుఖాన్ని పొందుతోంది. ఈ వాహనంపై అమ్మవారి దర్శనం వల్ల యోగసిద్ధి చేకూరుతుందని భక్తుల విశ్వాసం. వాహనసేవలో పెద్దజీయర్ స్వామి చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి.వీరబ్రహ్మం, - మిగతా 2లో..



## శ్రీ సత్యసాయి బాబా శత జయంతి

# ఉత్సవాలు ప్రారంభం





**పుట్టపర్తి, సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఈనెల 19న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , 22, 23 తేదీల్లో భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, పలువురు ముఖ్యమంత్రులు, గవర్నర్లు, వివిధ రాష్ట్రాల నుంచి వివిఐపీలు,విఐపీలు పుట్టపర్తి లో పర్యటించనున్న నేపథ్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లపై అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ మధుసూదన్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశించారు,సోమవారం పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాష్ట్ర అడిషనల్ డీజీ మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు డాక్టర్ షిమోసి, ఫక్కీరప్ప కాగినెల్లి, అన్బురాజన్, సత్య యేసు బాబు, జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు, డీఐజీ డాక్టర్ షిమోసి ఐపీఎస్, జిల్లా ఎస్పీ ఎస్. - మిగతా 2లో..

### ఉక్కు' కార్మికులపై సీఎం వ్యాఖ్యలు

## అభ్యంతరకరం

### - ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల



**అమరావతి, సూర్యవాస్తవం:** విశాఖ ఉక్కు కార్మికులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, ఉక్కు పరిశ్రమ కార్మికులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని, ప్రైవేటీకరణ లేదని ప్రధానితో బహిరంగ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఎంత ఉత్పత్తికి అంతే వేతనం అంటూ అధికారులు సర్క్యులర్ జారీ చేయడాన్ని షర్మిల తప్పుబట్టారు.
30 వేల మంది కార్మికులను 18 వేలకు కుదించారని, ఉక్కు ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు తగ్గించారని, 45 రోజుల పాటు సరిపాడా నిల్వ ఉండాల్సిన - మిగతా 2లో..

### తిరుపతి సమీపంలో

## పారిశ్రామిక పార్క్

- 500 ఎకరాలు కేటాయించిన ఏపీ ప్రభుత్వం
- సీఐఐ సదస్సులో ఎఫ్ఎస్ఎమ్ఈతో ఎమ్ఓయూ
- త్వరలో తెలంగాణలోనూ ఒప్పందం




**విజయవాడ, సూర్య వాస్తవం:** తిరుపతికి సమీపంలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో రౌతు సురమాల వద్ద పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 500 ఎకరాల భూమిని కేటాయించిందని చిన్న, మధ్య తరహా పరిశ్రమల సమాఖ్య (ఎఫ్ఎస్–ఎమ్ఈ) జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి తెలిపారు. - మిగతా 2లో..

## డిజిటల్ విశ్వవిద్యాలయంగా అంబేడ్కర్ వర్సిటీ

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటు
- నేడు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో అవగాహన ఒప్పందం

**హైదరాబాద్, సూర్య వాస్తవం:** ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ (ఐడియా)ను స్థాపించడానికి కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీఒఎల్)తో ఒక మైలురాయి అవగాహన ఒప్పందంపై హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఎఒయు) సంతకం చేయనుంది. ఈ అవగాహన ఒప్పందంపై నవంబర్ 18న ఉదయం 10.30 గంటలకు బీఆర్ఎఒయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, కామన్వెల్త్ ఆఫ్ - మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



### శ్రీసత్య సాయి బాబా జయంతి ఉత్సవాలకు

## పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి, సూర్య వాస్తవం:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేం దుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ వేడుకలు నవంబర్ 13 నుండి ప్రారంభమై 23 వరకు పుట్టపర్తిలో అద్భుతంగా జరగనున్నాయని ఆయన సోమవారం ఒక ప్రకటనలో వివరించారు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తిలో ఈ శతజయంతి వేడుకలు చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సూచనలు జారీ చేసిందని, వాటి ప్రకారం జిల్లా యంత్రాంగం మొత్తం సిద్ధమైందని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని విభాగాల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. భగవాన్ శతజయంతి ప్రధాన కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయనున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు, ఇప్పటివరకు పుట్టపర్తి క్షేత్రానికి 96,250 మంది భక్తులు విచ్చేశారని, వారిలో చాలామంది సాయి100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు.
సోమవారం నాడు కేంద్ర మంత్రి - మిగతా

### శ్రీసత్య సాయి బాబా జయంతి ఉత్సవాలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

యష్ గోయల్, భారత ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవై తదితరులు పుట్టపర్తి సందర్శించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 19 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 1,101 మంది యాత్రికులు వాటిని వినియోగించుకున్నారని తెలిపారు. అదనంగా 232 మంది యాత్రికులు వివిధ బస్సుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, సాయి నగర్ క్రికెట్ గ్రౌండ్, అమూల్య లేఅవుట్, పరేడ్ గ్రౌండ్, ఆనంద్ విలేజ్, సందీప్ బేల్యా, చెరుకూరి గ్రౌండ్, బుక్కపట్నం రోడ్డు, కమ్మవారిపల్లి తదితర పది ప్రదేశాలు ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 94,795 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 24,400 మందికి తాత్కాలిక వసతి కల్పించినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ వాహనాలలో 12 అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, 26 బేసిక్ లైఫ్ సపోర్ట్ వాహనాలను సిద్ధం చేశారు. అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు మరియు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

### ఉక్కు' కార్మికులపై సీఎం వ్యాఖ్యలు

# అభ్యంతరకరం

(మొదటిపేజీ తరువాయి)

కేవలం 5 రోజులకు మించి నిల్వలు పెట్టడం లేదన్నారు. ఐరన్ ఓర్ అందక నెలకు వారం రోజులు ఉత్పత్తి ఆపుతున్నారని తెలిపారు. తప్పులన్నీ యాజమాన్యం దగ్గర పెట్టుకుని కార్మికులపై నిందలు మోపడం సరికాదన్నారు.

### తిరుపతి సమీపంలో

# పారిశ్రామిక పార్క్

(మొదటిపేజీ తరువాయి)

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యదర్శి (ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్) డాక్టర్ ఎన్ యువరాజ్, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ సీఈఓ సీఎమ్ శ్రీకాంత్‌వర్మ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ శుభంబన్సాల్‌తో ఎఫ్ఎస్ఎమ్ఈ ఒప్పందం చేసుకుందన్నారు. విశాఖపట్నం-చెన్నై కారిడార్‌లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక పార్క్‌గా పేరొందిన శ్రీసిటీకి 40 కి.మీ., స్పేస్‌కు 40 కి.మీ., రేణిగుంట విమానాశ్రయానికి 30 కి.మీ., కృష్ణపట్నం పోర్ట్‌కు 60 కి.మీ., దూరంలో నూతన చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎమ్ఈ) కోసం ఈ భూమిని కేటాయించారని వివరించారు. ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన పరిశ్రమలను ఇక్కడ నెలకొల్పనున్నామని తెలిపారు. రూ.2వేల కోట్ల పెట్టుబడి, 15 వేల ఉద్యోగాల కల్పన, ట్రేడ్ యాక్టివిటీతో దాదాపు 900 పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటవుతాయని పేర్కొన్నారు. శ్రీసిటీలోని పెద్ద పరిశ్రమలకు అవసరమైన యాంక్సిలరీ సపోర్ట్ కోసం అవసరమైన పరిశ్రమలను నెలకొల్పేందుకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో చర్చించామనీ, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. చెన్నై, కర్ణాటక సరిహద్దులో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటవుతున్నదనీ, ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు తమను సంప్రదించాలని కోరారు. తెలంగాణలో కూడా ఈ తరహా పారిశ్రామిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తామని వివరించారు. రెండు తెలుగురాష్ట్రాల్లో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఎఫ్ఎస్ఎమ్ఈ కృషి చేస్తుందని చెప్పారు.

# గ్రీన్ ఎనర్జీ ఎంతో ఉపయోగకరం

### - కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

**కర్నూలు:** పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పిఎస్‌పిల) మిగులు గ్రీన్ ఎనర్జీ నిల్వ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ నుండి నేరుగా ప్రత్యేక విమానంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పి విక్రాంత్ పాటిల్, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, కర్నూలు ఆర్‌డిఓ సందీప్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన ఓర్వకల్లు మండలం పిన్నాపురంలోని గ్రీన్ కో ప్రాజెక్టు ప్రాంతానికి కేంద్ర మంత్రి చేరుకొని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. సౌరశక్తిలేని సమయాల్లో మిగులు గ్రీన్ పవర్‌ను నిల్వ చేయడం ద్వారా విద్యుత్ డిమాండ్‌ను అధిగమించవచ్చని తెలిపారు. ఇందులో పిఎస్‌పిలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. పిఎస్‌పి జలాశయాల నుండి బాష్పీకరణ నష్టాల సమస్య పరిష్కారానికి తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను అమలు చేయాలని సూచించారు. సకాలంలో స్థల కేటాయింపు, నీటి కేటాయింపు, వేగవంతమైన అనుమతుల ద్వారా పిఎస్‌పి అభివృద్ధిని సులభతరం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. పిఎస్‌పిల నుండి నిల్వ సామర్థ్యం, నిల్వ చేసిన శక్తిని సేకరించడానికి టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్ మార్గదర్శకాలను కేంద్రం జారీ చేసిందన్నారు. మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యుత్ అథారిటీ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# చిన్నశేష వాహనంపై అమ్మవారి అభయం

(మొదటిపేజీ తరువాయి)

సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




❖ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన,నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు.టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి. శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.

---

### శ్రీ సత్యసాయి బాబా శత జయంతి

# ఉత్సవాలు ప్రారంభం




(మొదటిపేజీ తరువాయి)


సతీష్ కుమార్, ఐపీఎస్ ప్రధాని పర్యటనకు సంబంధించిన మినిట్ టు మినిట్ షెడ్యూల్, రూట్ మ్యాప్, సత్యసాయి విమానాశ్రయం నుండి సాయికుల్వంత్ హాల్ వరకు రోడ్డు మార్గాలు, హిల్ వ్యూ స్టేడియం ఏర్పాట్లు ,ప్రధాని సందర్శించే ప్రాంతాలు వంటి వివరాలను గూగుల్ జియో మ్యాప్ ద్వారా ప్రదర్శిస్తూ రాష్ట్ర డీజీ, ఐజీకి వివరించారు, అడిషనల్ డీజీ, ఐజీ మాట్లాడుతూ... బాబా జయంతి ఉత్సవాలు, వీఐపీల పర్యటనలు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరగాలన్నారు. డి ఎఫ్ ఎం డి ద్వారా స్టేడియం సాయి కుల్వంత్ హాల్ వెలుపలకు వచ్చే వారందరిని తనిఖీలు చేసి పంపాలన్నారు, భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు.కేటాయించిన బాధ్యతల్లో ప్రతి పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సెక్టార్ ఇన్చార్జిలు వారి వారి సిబ్బంది తమ విధులలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రముఖులు వచ్చే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, బస్సులు, ఆటోలు రోడ్డుపై నిలిపివేయకుండా పక్కకు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, కాన్వాయ్, విమానాశ్రయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ సభ ప్రాంగణాల వద్ద పూర్తి అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు.దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని, క్రింది స్థాయి సిబ్బందిని నిరంతరం మానిటరింగ్ చేస్తూ బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. డీఐజీలు డాక్టర్ షిమోసి, ఫకీరప్ప, అన్బురాజన్, సత్య యేసు బాబు, ఎస్పీలు సతీష్ కుమార్, జగదీష్, పరమేశ్వర్ రెడ్డి, రాధిక, దీపికా పాటిల్, కృష్ణకాంత్ పటేల్, రానా, సుమిత్ సునీల్, ట్రైనీ ఐపీఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### డిజిటల్ విశ్వవిద్యాలయంగా

# అంబేడ్కర్ వర్సిటీ

(మొదటిపేజీ తరువాయి)

లెర్నింగ్ అధ్యక్షుడు, సీఇవో ప్రొఫెసర్ పీటర్ స్కాట్ అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో సంతకం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక భాగస్వామ్యంతో ఓపెన్ యూనివర్సిటీ ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఎదగడానికి ముంద డుగు వేస్తోంది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపర చడానికి ఐడియా అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ప్రధాన చొరవతో టెక్నాలజీ-ఎనేబుల్డ్ లెర్నింగ్, కృతిమ మేథస్సులో మైక్రో-క్రెడెన్షియల్స్ ద్వారా ఫ్యాకల్టీ అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ బ్లూప్రింట్‌ను రూపొందించడం, వర్చువల్ ల్యాబ్‌లకు మద్దతు, ప్రాంతీయ డిజిటల్-లెర్నింగ్ కన్సార్టియం తదితరాలు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రయత్నాలతో నాణ్యమైన విద్యను అందుబాటులోకి విశ్వ విద్యాలయం తేనుంది. విద్యావేత్తలు, అభ్యాసకులను శక్తివంతం చేయనుంది.ౘప్రొఫెసర్ పీటర్ స్కాట్ నవంబర్ 18న ఓపెన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత ఆధారిత విద్యను




అభివృద్ధి చేయడంలో దశాబ్దాల పాటు సుదీర్ఘమైన అనుభవాన్ని ప్రొఫెసర్ స్కాట్ కలిగి ఉన్నారు. ప్రభుత్వాధినేతలచే స్థాపించబడిన కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్, ఓపెన్ లెర్నింగ్, టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను విస్తతం చేయడానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వ సంస్థ. 1987లో కామన్వెల్త్ అఫ్ లెర్నింగ్‌ను ఏర్పాటు చేశారు.

ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో, ముఖ్యంగా సమగ్రమైన, సమానమైన జీవితకాల అభ్యాస లక్ష్యాలతో ఇది పని చేస్తుంది. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ దార్శనికతను ప్రతిబింబిస్తూ, విద్యలో డిజిటల్ పరివర్తన, సామాజిక న్యాయం పట్ల ఓపెన్ యూనివర్సిటీ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది. సీఓఎల్ మద్దతుతో భారతదేశ డిజిటల్ విద్యా ఉద్యమానికి నాయకత్వం వహించడానికి ఓపెన్ యూనివర్సిటీ సిద్ధమవుతోందని విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వెల్లడించారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## పిజిఆర్ఎస్ అర్జీలను అధికారులు
# క్షేత్రస్థాయిలో పర్యటించి సకాలంలో పరిష్కారం చూపాలి

**• జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 17:** పిజిఆర్ఎస్ అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సకాలంలో, నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ఇటీవల ముఖ్య మంత్రి చిన్నమండెం పర్యటన సందర్భంగా వచ్చిన అర్జీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అర్జీ దారునితో మాట్లాడి సంతృప్తికరంగా నాణ్యతతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడంజరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.



**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు :** వీరబల్లి మండలం, సోమవరం గ్రామ పంచాయతీ పరిధిలోని పుత్తా వాడ్లపల్లి కు చెందిన ఎం.పీ చిన్న కృష్ణారెడ్డి నాకు సోమవరం గ్రామము నందు వ్యవసాయ భూములు కలవు.పట్టాదారు పాస్ పుస్తకం నెం. 790 లో నా పట్టాదారు పాసులో ప్రస్తుతం ప్రభుత్వం వారు భూ రీసర్వే చేస్తున్న నేపథ్యంలో నా 1బి మరియు అడంగల్లు లను పరిశీలించగా నా ఖాతాలోని 6 సర్వే నెంబర్ల కొంత విస్తీర్ణం కొందరి ఖాతాలలోకి ముటేషన్ చేయబడినట్లు తెలియవచ్చింది. ఇలా నా ఒక్కరి ఖాతా నుండే 6 సర్వే నెంబర్లలోని భూమిని 5 మంది వ్యక్తుల ఖాతాలలోకి ఒకేసారి ఆన్ లైన్ ఎందుకు చేయడం జరిగిందో తెలియలేదు. నేను ఈ విషయమై అప్పటి తహశీల్దారు కి విన్నవించుకొన్నాను. తహశీల్దారు గారు విచారణ జరపగా సదరు 5 మంది వ్యక్తులలో నలుగురు ఖాతా దారులు ఈ ముటేషన్ జరిగినదానిని గురించి తమకు కూడా తెలియదని నా ఖాతాలోకి ముటేషన్ చేయడానికి తమకు ఎటువంటి అభ్యంతరము లేదని కార్యాలయానికి వచ్చి వ్రాతపూర్వకంగా వారి సమ్మతి తెలియజేయడం జరిగిందని తహశీల్దారు సదరు 4 సర్వే నెంబర్లలోని భూమిని తిరిగి నా ఖాతాలోనికి ముటేషన్ చేశారని, మునుపు ముటేషన్ చేయబడిన 6 సర్వే నెంబర్లలో సర్వే నెం.312/12 లోని పూరా 0.26 సెంట్ల పైకి 0.14 సెంట్లు, మరియు 212/3 సర్వే నెంబరు 1.43 సెంట్ల పైకి నా పాస్ పుస్తకం ఖాతాలోని 0.70 సెంట్ల నుండి 0.23 సెంట్లు యం.పి.రామాంజులమ్మ ఖాతా నెంబరు 929 లోనికి ముటేషన్ చేయబడ్డాయి. అనగా ఒకే వ్యక్తి ఖాతాలోనికి నా ఖాతాలోని 2 సర్వే నెంబర్లలోని భూమి ముటేషన్ చేయబడినదని,

సదరు భూములు మా తాతల కాలం నుండి మా స్వాదీనములోనే మా అనుభవంలోనే వున్నాయని, నేను రామాంజులమ్మ గారిని సంప్రదించగా నాకు ముటేషన్ చేయడానికి తన సమ్మతిని తెలపడానికి ఇంతకాలం వాయిదాలు వేస్తూ వచ్చి ప్రస్తుతం రీ-సర్వే వచ్చేసరికి పూర్తిగా నిరాకరించింది. నా సర్వే నెంబరు 312/12 లోని 0.26 సెంట్ల భూమిపై 212/3 సర్వే నెంబరు లోని 0.70 సెంట్ల భూమికి ఆమెకు ఎటువంటి హక్కులేదని వారి వద్ద ఎటువంటి ఆధారాలు లేవని తెలియజేస్తూ,తమరు తగు విచారణ జరిపి యం.పి. రామాంజులమ్మకు అక్రమంగా జరిగిన ముటేషన్ ను రద్దుచేసి నాకు న్యాయం న్యాయం చేయగలరని జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

పెనగలూరు మండలం పెనకలూరుకు చెందిన అభినేని ప్రియ స్వప్న నేను నా భర్త ఇద్దరు పిల్లలు పెనగలూరులో నివాసము ఉంటూ జీవనోపాధి కొరకు కువైట్లో కొంతకాలం అన్నామని మళ్లీ తిరిగి వచ్చి వెనగలూరులోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం వారు మ్యాపింగ్ చేసే సమయంలో తప్పుగా వేరొక ప్రదేశంలో ఉన్నట్టు మ్యాపింగ్ చేశారని మేము వ్యవసాయ అవసరాల కోసం, ప్రభుత్వ సాయం కోసం వెళ్ళినప్పుడు వెనగలూరు లో మ్యాపింగ్ లేకపోవడం వలన ప్రభుత్వం నుండి వచ్చే సహాయం, పథకాలు అందుకుండా పోతున్నాయని కావున తమరు నా భర్తను మా స్వగ్రామం పెనగలూరులో మ్యాపింగ్ అయ్యేవిధంగా చూడాలని జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

నందలూరు మండలం, పొత్తసి గ్రామం కు చెందిన కొండేటి సాంబశివనాయుడు తనకు ముగ్గురు కూతుర్లు ఉన్నారని వారికి పిల్లలు అయిపోయి సుమారు 15 సంవత్సరాల అయిందని, నా రెండో కూతురు అల్లుడు పెనగలూరులో నివాసం ఉంటున్నారని మ్యాపింగ్ చేసే సమయంలో పెనగలూరులో ఉన్నట్టు చూపారని అందువలన గతంలో వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపేసారని ఈ వయసులో పనిచేస్తున్న జీవనం సాగించడానికి కష్టమవుతున్నదని వృద్ధాప్య పింఛన్ ను ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు. సదరు సమస్యలన్నింటిని నిర్ణీత గడువుగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డిపిఓ రాధమ్మ, హౌసింగ్ పి. డి కె. రమేష్ రెడ్డివివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎంపీతో కలిసి రైతు సంఘం నాయకులు
# మామిడిపండ్ల పరిశ్రమ యజమానులతో సమీక్ష సమావేశం

**• ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**• ప్రభుత్వంతో మాట్లాడి ఫ్యాక్టరీలలో మామిడి రైతులకు కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం**




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 17:** చిత్తూరు పట్టణంలోనే కలెక్టర్ సభా ప్రాంగణంలో రైతు సంఘం నాయకులు, మామిడిపండ్ల పరిశ్రమ యజమానులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎంపీ దుగ్గమల్ల ప్రసాద్రావు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తో కలిసి చర్చలలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మంత్రి మాట్లాడుతూ మామిడి పండ్ల రైతులకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. అలాగే మామిడి కాయలు పరిశ్రమలకు తెచ్చే రైతుల కోసం పరిశ్రమలలో రోడ్లు వీధిలైట్లు, వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి మండిపల్లికి జిల్లా కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. మామిడి రైతుసంఘం నాయకులు, పరిశ్రమల యజమానులు పాల్గొని, రైతులకు మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్వీయూలో అంతర్జాతీయ కాలిబర్ సదస్సు




**క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్, ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం, గాంధీనగర్ గుజరాత్ సంయుక్త ఆధ్వర్యంలో కాలిబర్ 2025 మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు, అంబేద్కర్ యూనివర్సిటీ ఇంచార్జీ విసి ఆచార్య ఎస్. విజయభాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047 కు అనుగుణంగా సమాచార సేవలు అందించాలని గ్రంథపాలకులకు పిలుపునిచ్చారు. ఇన్ఫ్లిబ్నెట్ డైరెక్టర్ ఆచార్య దేవకి మదల్లి మాట్లాడుతూ తాము దేశంలోని వివిధ యూనివర్సిటీలలో మహాసభలు నిర్వహించి ఏ విధంగా గ్రంథాలయ పాలకులను, గ్రంథాలయ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామో తెలిపారు. యుజిసి విభాగం అయిన ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం సమాచార వ్యాప్తికి అనుసరిస్తున్న వివిధ సాంకేతిక పద్ధతులను వివరించారు. సదస్సులో ముఖ్య అతిథి ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక వర్సిటీ విసి ఆచార్య ఉమాకాంజిలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పరచుకున్న వికసిత్ భారత్ 2047 కి అనుగుణంగా గ్రంథ పాలకులు, గ్రంథాలయాలు ఎలాంటి పాత్రను పోషించాలో సమగ్రముగా వివరించారు. ఏ దేశంలో అయితే గ్రంథాలయాలు ఆదరణకు, గుర్తింపుకు నోచుకుంటాయో ఆ దేశాలలో అభివృద్ధి ఫలాలు ప్రతిఫలిస్తాయని తెలిపారు. భారతదేశంలోని గ్రంథాలయ సమాచార శాస్త్ర ఆచార్యులలో సీనియర్ అయిన ఆచార్య సి ఆర్ కరిసిద్దప్పని తిరుపతి పాలిటెక్నిక్ గంధపాలకుడు నటరాజనాయుడు పట్టు శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ విసి ఆచార్య తాతా నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు,, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆచార్య సురేంద్రబాబు, దాదాపు 8 దేశాల ప్రతినిధులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మంది లైబ్రరీ సైన్స్ ప్రొఫెసర్లు , గ్రంథ పాలకులు, వివిధ వర్సిటీల తొమ్మిది మంది ఉపకులపతులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుల
# పరిష్కారంలో ఆలస్యం చేయరాదు

**- జిల్లా ఎస్పీ స్పష్టం**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 17:** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని లిజిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసాలు, ప్రేమపేరుతో మోసాలు, ఇతర సమస్యలపై ఎస్పీ స్వయంగా విచారణ జరిపారు. ఎస్పీ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, చట్టపరిదిలో "తక్షణ న్యాయం అందించాలి, ఆలస్యం చేయరాదు" అని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే, వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి అని స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది

**- పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్**



**రాయచోటి - సూర్య వాస్తవం, నవంబర్ 17:** బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేక పోవడానికి ముఖ్య కారణం బీహార్‌లో ఎన్నికల సంఘం ఎన్నో ఇబ్బందులను కల్పించిందని పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లా బకాష్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో సూర్య వాస్తవం విలేకరితో మాట్లాడుతూ తల్లిదండ్రుల పుట్టిన తేదీ సర్టిఫికెట్లను సమర్పించాలంటూ తీవ్రమైన ఆంక్షలు విధించిందని, తద్వారా అత్యధిక సంఖ్యాకులు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని ఆయన చెప్పారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి పార్టీలను నిరాశపరిచాయన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనని ఆర్ఎస్ఎస్ తపాలా బిళ్ళను, ఆ సంస్థ శత వార్షికోత్సవం సందర్భంగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విడుదల చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.

## సచివాలయాల్లో ఉలవలు పంపిణీ



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, నవంబర్ 17:** మండల కేంద్రంలోని మొత్తం ఏడు సచివాలయాల్లో ఈ రోజు సోమవారం ఏవో సయ్యద్ భాష అధ్యక్షతన ఉలువల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకొని ఉలవలు విత్తనాలు తీసుకోవాలని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతి రైతు సీజన్లో రైతులకు ఉలవవేస్తే మంచి దిగుబడి వస్తుందని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, దోనికొండ ఆనంద్, అక్రమ భాష, మాజీ కోఆప్షన్ సభ్యుడు సికిందర్, డీలర్ బాబు, బి రవీందర్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ సాదిక్ భాషా, నరేష్, ఫిరోజ్, రైతులు, సచివాలయం ఉద్యోగులు సర్పంచులు సుధాకర్, శివప్ప నాయుడు రైతులు పాల్గొన్నారు.

## శివాలయాలలో కార్తీక శోభ



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, నవంబర్ 17:** కార్తీక మాసం పురస్కరించుకొని శివాలయాల్లో కార్తీక శోభ దీపాలంకరణ సోమవారం నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లి లోని సర్వ మంగళ దేవి రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వాములవారికి రుద్రాభిషేకం పాలాభిషేకం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ ప్రాంగణమంతా దీపా లంకరణతో నిండిపోయింది. ఈ సందర్భంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. చివర సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దీపాలంకరణ చేశారు.



### ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే

# చారిత్రాత్మక వేదిక విశాఖ సిఐఐ సమ్మిట్

**• వై నాగేశ్వర యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**కర్నూల్ - సూర్య వాస్తవం, నవంబర్ 17:** కర్నూల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నాగేంద్ర, రవికుమార్, కె.వి సుబ్బారెడ్డి ఇతర టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన 30వ సీఐఐ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ భారీగా పెట్టుబడులను తీసుకురావడం జరిగింది. మొత్తం 60 దేశాల నుంచి ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరర్రై, కేవలం రెండు రోజుల వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం 613 ఎంవోయూలు కుదుర్చుకుందని, ఫలితంగా రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాబోతున్నాయని, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలియజేశారు. అలాగే రాయలసీమ దశ తిరిగబోతుంది.

రేమండ్ గ్రూప్ ఈ ప్రాంతంలో.. రూ.1201 కోట్ల పెట్టుబడులతో 3 ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడం జరిగింది. అపారెల్, ఆటో, ఏరోస్పేస్ రంగాల్లో రేమండ్ గ్రూప్ ఈ పెట్టుబడులు పెట్టనుందని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఎన్నికల వేళ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని. రాబోయే 3 - 4 ఏళ్లలో పూర్తి చేస్తారని, అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.20 లక్షల పెట్టుబడులు చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు సాధించారని. తాజాగా రేమండ్ గ్రూప్ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని.. మరో రెండు సంవత్సరాల్లో అనగా 2027 నాటికి ఈ మూడు ప్రాజెక్టులను ప్రారంభిస్తుందని, అలాగే విశాఖపట్నం నందు డేటా సెంటర్ పెట్టబోతున్నారని.రానున్న రోజుల్లో విశాఖపట్నం వరల్డ్ డేటా సెంటర్‌గా అవతరిస్తుందని, పర్యాటక రంగంగా కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# రైతులకు అండగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

**• డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్న ఏపిజిబి మేనేజర్ వై సింహాచలం**





**శాంతిపురం - సూర్యవాస్తవం, నవంబర్ 17:** ఆధునిక వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో రైతులు ఆ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వై సింహాచలం అన్నారు. మండల సచివాలయ కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్ పి ఓ) ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రాయితీతో రైతులు అందజేస్తున్న డ్రోన్ యొక్క పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు రాయితీపై రుణాలను అందజేసేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాంతిపురం శాఖ ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికతపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి యు కిషోర్ అన్నారు. అనంతరం స్థానిక మండల సచివాలయ కేంద్రంలో ఉన్న మైదానంలో రైతులతో కలిసి అధికారులు డ్రోన్ యొక్క పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామలామణి, మాజీ రెస్కో డైరెక్టర్ విజయకుమార్, ఏపీఎం కేఎం శ్రీనివాసులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం లోని రైతులు సి.శ్రీనివాసులు రెడ్డి, నారాయణప్ప, అమృత, వసంతమ్మ, రామకుప్పం, మండలానికి చెందిన సచివాలయ ఉద్యోగులు ఎఐవోలు తదితరులు పాల్గొన్నారు.

### లోతువాని గుంటలో అగ్ని ప్రమాద బాధితులకు

# అండగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ

**నాయుడుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 17:** నాయుడుపేట పట్టణంలోని లోతువానిగుంటలో ఆదివారం సంభవించిన గ్యాస్ సిలిండర్ పేలుడు స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. ఈ ప్రమాదంలో సుబ్బమ్మకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమవడమే కాక, పక్కనే ఉన్న రవణమ్మ ఇంటి ఒక భాగం కూడా తీవ్రమైన నష్టాన్ని చవిచూసింది. ఈ ఘటన వివరాలు తెలుసుకున్న నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ సోమవారం ఉదయం టిడిపి నాయకులతో కలిసి బాధిత ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో ఒంటికాలే మిగిలిపోయిన కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించి, వెంటనే స్పందించిన ఆయన బాధితురాలు సుబ్బమ్మకు తనవంతు సాయంగా రూ.10,000 నగదును అందజేశారు. అగ్ని ప్రమాదంతో తన నివాసం పూర్తిగా బూడిదైపోవడంతో బాధలో ఉన్న సుబ్బమ్మకు ఈ సహాయం కొంత భరోసానిచ్చింది. పక్కనే ఉన్న రవణమ్మ ఇంటి పాక్షిక నష్టం కూడా పరిశీలించిన వైస్ చైర్మన్, ఇలాంటి బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్లు



మంజూరు చేసే దిశగా వెంటనే చర్యలు ప్రారంభించాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ "ప్రజలకు ఏ సమస్య వచ్చినా మేము వారి వెంటే ఉంటాం. ప్రభుత్వం తరపున అండగా నిలుస్తాం. ఇలాంటి అగ్ని ప్రమాద బాధితులను పునరావాసం చేయడం మాకు ప్రధాన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వినుకొండ ధనంజయ, కె. శ్రీనివాసులు, గుంటూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా మంత్రుల సమీక్ష




**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 17:** భగవాన్ శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి ఈ నెల 19 న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు రానున్న సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ సవితమ్మ, రాష్ట్ర నోడల్ అధికారులు ఎం.టి.కృష్ణబాబు, జి వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ లతో కలిసి రాష్ట్రస్థాయి అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులతో భారత ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహణ. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వర్టు కట్టలు దెబ్బతిన్న చెరువులు కుంటలను గుర్తిస్తున్నాం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, నవంబర్ 17:** మండలంలో గతంలో నిర్మించిన చెరువులు కుంటలు, కాలువలు కల్వర్టు లను గుర్తించి నివేదికలు కలెక్టర్ కు పంపిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డయ్య తెలిపారు. సోమవారం మండలంలోని అనంతపురం చౌటపల్లి కస్తూరిరాజుగారి పల్లి కుర్నూతల గ్రామాలలోని చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో లక్కిరెడ్డిపల్లి మండలానికి వెలిగల్లు ప్రాజెక్టు నీరు ప్రతి చెరువుకు వదిలామని ఈ నీరు ఎక్కడే గాని వృధాగా పోకుండా అన్ని చెరువుల్లోనే ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు అన్ని చెరువులను కుంటలను పరిశీలించి మరమ్మతులు ఉంటే నివేదికలు పంపిస్తున్నామని ఆయన తెలిపారు. చెరువుల్లోకి వెలుగల్లు నీరు వెళ్ళని చెరువులు ఉంటే వాటిని గుర్తించి కాలువలు ఎన్ఆర్ఐ జిఎస్ నిధులతో మరమ్మతులు చేసి నీరు వదులుతామన్నారు. ఇప్పటికీ మండలంలో 15 చెరువుల పైన పరిశీలించామని వాటి గురించి నివేదికలు కలెక్టర్ కు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జేఈ భాష ఎన్ ఆర్ జి ఎస్ జే ఈ అరుణ్ భాష టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## సొసైటీ బ్యాంక్ 72 వ సహకార వారోత్సవాలు



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, నవంబర్ 17:** మండల కేంద్రంలోని సొసైటీ బ్యాంకులో 72వ సహకార వార్షికోత్సవాలు అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 3 లక్షల రూపాయలు ఉన్న లోన్ పరిమితిని 5 లక్షలకు పెంచారని అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.జనార్ధన్, షాహిద్ భాష సీనియర్ ఇన్స్పెక్టర్, మండల అధ్యక్షుడు రామాంజులు రెడ్డి, చామాలగొంది సర్పంచ్ శివప్ప నాయుడు, కే షామీర్ భాష సీఈవో, వీరేశం సొసైటీ మేనేజర్, డైరెక్టర్ మునాఫ్ రమణ, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ మైనార్టీ టిడిపి నాయకుడు అక్రమ భాష, సోమయాజులపల్లి సర్పంచ్ చంద్ర, మండల టిడిపి నాయకులు బూత్ కన్వీనర్స్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతులు పాల్గొన్నారు.




### విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో

# ఉపాధ్యాయులది కీలక పాత్ర

**• సన్మానంలో ఎమ్మెల్యే కందికుంట**




**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 17:** విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కదిరి ప్రాంతం నుండి రాష్ట్ర, జిల్లా అవార్డు పొందిన గ్రహీతలను సోమవారం తన స్వగృహంలో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ విద్య, విద్యార్థుల అభివృద్ధికి వారు చేసిన అసాధారణ కృషి ఎనలేనిదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. మరియు నియోజకవర్గం యొక్క సమిష్టి విజయాలను హైలైట్ చేశారు. అవార్డు గ్రహీతలను సత్కరించడానికి, విద్యావేత్తల విలువలను చెప్పడానికి సీనియర్ టిడిపి నాయకుడు బహావుద్దీన్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఎంపియుపిఎస్ తనకల్లు, ప్రధానోపాధ్యాయులు జి హూర్ బాను, ఎం అబ్దుల్ వజీద్, ఎస్జిటి, ఎంపియుపిఎస్ గాండ్లపెంట, జి ఎండి ఎదుల్లా, ఎస్జిటి, ఉర్దూ ఎంపిపిఎస్ కురుమాల, తన అంకితభావంతో కూడిన సేవ మరియు తన పాఠశాల సమాజంలో సానుకూల ప్రభావం కోసం గుర్తింపు పొందారని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని సమగ్ర శిక్ష విద్యా పర్యవేక్షణ అధికారి ఎం అబ్దుల్ మాలిక్ విద్యా పర్యవేక్షణ, పర్యవేక్షణలో తన అత్యుత్తమ పాత్రకు జిల్లా ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం హర్షనియ జమన్నారు. తలుపుల మండలం, నూతనకాలువ ఎంపీపీ స్కూల్ ఎస్జీటీ మొహమ్మద్ సమీవుల్లా, తన పాఠశాల సమాజంలో తన అంకితభావంతో కూడిన సేవ మరియు సానుకూల ప్రభావాన్ని చూపినందుకు గుర్తింపు పొందారు. "విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే ఉత్తమ మూలం" అని పేర్కొన్నారు, పిల్లల విద్యా మరియు వ్యక్తిగత అభివృద్ధిలో విద్యావేత్తలు పోషించే ముఖ్యమైన పాత్రను నొక్కి చెప్పారు. టిడిపి నాయకులు బహావుద్దీన్ ఉపాధ్యాయుల అవిశ్రాంత సేవను ప్రశంసించారు. నాణ్యమైన విద్య ద్వారా సమాజ పురోగతి నడపబడుతుందనే సందేశాన్ని బలోపేతం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి సహకరించిన స్వచ్ఛత భారత్ డైరెక్టర్ పర్వీన్ భాను, బాహావుద్దీన్‌కి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఫించా రహదారి పునరుద్ధరణ, జరికోన ప్రాజెక్టు నీటిని

# చెరువులకు మళ్లింపుకై కలెక్టర్‌కు వినతి

**• డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్**

**రాయచోటి - సూర్య వాస్తవం, నవంబర్ 17:** రాయచోటి - ఫించా ప్రధాన రహదారంతా పూర్తిగా దెబ్బతినిందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు షేక్.అల్లాబకష్, డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్ లతో కలిసి కలెక్టర్ కు ఇవ్వాల్సిన వినతి పత్రాన్ని ఆయన సెలవులో ఉన్న కారణంగా సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికపై జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. రోడ్డుపైన నడవాలంటేనే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజన సూన్యమని ఆ వినతి పత్రములోపేర్కొన్నారు. నిరుపేద రైతుల సాగు నీటి అవసరాలను దృష్టిలో ఉంచు కొని, జరికోన ప్రాజెక్టు పరిధిలో ని చెరువులకు నీటిని మళ్లించే చర్యలుతీసుకోవాలని, హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు అందించినట్లే ఇతర చెరువుల కు కూడా నీటి మళ్లింపు జరిగితే రైతులుకు ప్రయోజనంగా ఉంటుందని ఆపత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకృష్ణ, దర్బార్ భాష, అన్నమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ దుగ్గనపల్లి సురేంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాబాసర్దార్, సుండుపల్లి, వీరబల్లి మండల అధ్యక్షులు సల్మాన్, రెడ్డెయ్యరాజు, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.



# సీటీఎంలో మహిళ దారుణ హత్య

**• కొడుకు పాత్ర పైనే పోలీసులకు అనుమానాలు**







**మదనపల్లి - సూర్య వాస్తవం, నవంబర్ 17:** అన్నమయ్య జిల్లా లోని మదనపల్లి మండలం, సిటిఎం క్రాస్ రోడ్డు లో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. ఆగంతకులు గొంతుకు టవల్ బిగించి, ముఖం పై దారుణంగా కొట్టి హత్య చేసినట్లు ఆనవాళ్లు ఉన్నట్లు తెలిసింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. సీటీఎం క్రాస్ రోడ్డులోని పాకాలవీధికి చెందిన భూమల గడ్డోళ్ల లేట్ అంజనప్ప భార్య సావిత్రమ్మ అలియాస్ బుజ్జమ్మ (48) వీధినాటకాలు వేసుకుంటూ జీవనం చేసేది. ఈమెకు కుమారుడు ఆదిత్య, కుమార్తె కవిత ఉన్నారు. ఆదివారం రాత్రి 9.30లకు బహిర్భూమికని ఇంటి వెనుకవైపు ఉన్న చెట్లలోకి వెళ్లిన తిరిగి రాలేదు. ఉదయం శవమై కనిపించిందని కుటుంబీకులు తెలిపారు. సావిత్రమ్మను ఎవరు హత్య చేశారు. ఎందుకు చేశారన్నది తెలియరాలేదు. ఈ మేరకు మదనపల్లె తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**కుమారుడి పైనే అనుమానాలు:** సావిత్రమ్మను కుమారుడే హత్య చేసి ఉంటాడని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మద్యానికి అలవాటు పడిన సావిత్రమ్మ కుమారుడు ఆదిత్య మేస్త్రీ పని చేయడం తో డ్రైవర్ గా వెళ్లేవాడు. ఇటీవల పనులకు వెళ్లకుండా జులాయిగా తిరుగుతున్నాడు. అంతేకాకుండా తన వద్ద ఉన్న పాత బైక్ ను ఇచ్చేసి రెండురోజుల క్రితం షోరూమ్ బైక్ ను కొనుగోలు చేశాడు. దీంతో తల్లి సావిత్రమ్మ, మేనమామ హవుమంతప్ప లు మందలించారు. షోరూమ్ బైక్ ను తిరిగి వెనక్కి ఇచ్చేసారు. దీంతో ఆదిత్య అమ్మ పై కక్ష్య పెంచుకున్నాడు. రాత్రి ఇంటి సమీపంలో స్నేహితులతో కలిసి మద్యం తాగుతుండగా అదే సమయంలో సావిత్రమ్మ బహుర్భూమి కోసం అటుగా వెళ్లడాన్ని గమనించి మద్యం మత్తులో తల్లిని హత్య చేసి ఉంటాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తల్లి హత్యకు గురై మృత్యువాత పడగా ఆదిత్య ఇంటివద్ద లేకుండా పరారయ్యాడు. దీనికితోడు అతని సెల్ ఫోన్ స్విచాఫ్ చేసుకున్నాడు. దీంతో అతనిపై ఇంకా అనుమానాలు బలపడుతున్నాయి. పోలీసులు ఈ కేసును పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



# హిందూపురం వైసీపీ ఆఫీస్ దాడికి నిరసన

## • టీడీపీ నేతలు దుర్మార్గ పాలన సాగిస్తున్నారు : వైసీపీ నాయకులు



**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 17:** నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో హిందూపురం వైసిపి ఆఫీస్ పై టిడిపి గుండాల దాడికి నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సిటీ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా నల్లరిబ్బన్లు ధరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట, వైసిపి ఆఫీస్ పై దాడికి సంబంధించిన, చిత్రాలను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. కూటమి ప్రభుత్వ రెడ్ బుక్ పాలన నశించాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి, ఈ రాష్ట్రంలో ప్రశ్నిస్తున్న వారిపై,అక్రమ కేసులు బనాయించి, జైల్లో పెట్టి హింసించడం లాంటి,పనులు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ టిడిపి నేతలు దుర్మార్గ పాలన సాగిస్తున్నారని జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు.నిన్నటి రోజున హిందూపురం వైసిపి ఆఫీస్ పై టిడిపి గుండాలు చేసిన దాడి.. తెలుగుదేశం పార్టీ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆకృత్యాలకు నిరసనగా, ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు విఆర్సి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.గడిచిన ఒకటిన్నర సంవత్సరకాలం నుంచి.. ప్రశ్నిస్తున్న వారిపై.. తెలుగుదేశం పార్టీ.. దుర్మార్గంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయించడం జైల్లో పెట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వంపై మాట్లాడితే.. వారి ఇల్లు ధ్వంసం చేయడం, వారి ఆఫీసులపై పడి విధ్వంసం సృష్టించడం లాంటి ఆకృత్యాలకు టిడిపి నేతలు తెగబడుతున్నారని అన్నారు. 2014 -19 కాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా..బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇరిగేషన్ ల్యాండ్ లో అక్రమంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన నిర్మాణాన్ని తొలగిస్తే, దానిపై ఐదేళ్లు టిడిపి నేతలు అదేదో అన్యాయం అన్నట్టుగా మాట్లాడారని అన్నారు.ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా, ప్రభుత్వమే తొలి అడుగు వేయాలన్న ఆలోచనతో ఆరోజు జగన్మోహన్ రెడ్డి ఆ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న ఆస్తుల విధ్వంసం, అక్రమ కేసులు బనాయించి వైసిపి నేతలను జైల్లో పెట్టడం చూస్తుంటే, వారి అరాచకాల పరాకాష్ట ప్రజలకు ఇట్టే అర్థమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ.. చేసిన మోసాలు.. ప్రజలందరికీ అర్థమై.. ఈరోజు వారంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తున్నారని అన్నారు.మళ్లీ ఈ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన, రావాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్ష మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో సాగుతున్న దుర్మార్గాలు అన్నిటికీ.. ఆరోజు టిడిపి నేతలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### హత్యలతో సాక్ష్యాలను అణచే

# వైసీపీ పద్ధతిపై నిష్పక్షపాత విచారణ అవసరం




**నాయుడుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 17:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి అవినీతి కేసులో కీలక సాక్షి అయిన మాజీ విజిలెన్స్ అధికారి వై. సతీష్ కుమార్ అనుమానాస్పద మరణం రాష్ట్రాన్ని కలిచివేస్తుండగా, ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

**సాక్షులను అంతం చేయడం వైసీపీ పాత పద్ధతి ఎమ్మెల్యే విజయశ్రీ:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సాక్షులను తొలగించడం పాత అలవాటు అని ఆమె ఆరోపించారు. “పరిటాల రవి హత్య, మాజీ మంత్రి వై.ఎస్. వివేకానంద రెడ్డి కేసుల్లో సాక్ష్యాలను అణచివేయడానికి, నిజాలను తారుమారు చేయడానికి చేసిన ప్రయత్నాలు రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు అని అన్నారు. టీటీడీ పరకామణి కేసులో అదే పద్ధతి పునరావృతం, సతీష్ కుమార్‌ను అవినీతి బయటపెట్టినందుకే లక్ష్యంగా చేసుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సాధారణ మృతి కాదు ఇది రాజకీయ హత్య. కేసును నీరుగార్చే కుట్రలో భాగంగా ఇది జరిగింది అనే బలమైన అనుమానం మాకు ఉంది” అని విజయశ్రీ తెలిపారు. **తప్పుదారి ప్రచారాలతో నిజం దాచలేరు :** సతీష్ కుమార్ మృతిపై వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రజలు అవి నమ్మే స్థితిలో లేరని అన్నారు. “అబద్ధాలు ఎంత ప్రచారం చేసినా, నిజం బయటపడకుండా అడ్డుకోలేరు” అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. **పవిత్రమైన టీటీడీ ప్రతిష్టను కాపాడాలి :** టీటీడీ పవిత్రతకు భంగం కలిగించే ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు. సతీష్ కుమార్ మృతికి న్యాయం జరగాలంటే, టీటీడీ పరిపాలనలో పారదర్శకత నెలకొలవాలంటే తక్షణమే నిష్పక్షపాత విచారణ ఆదేశించాలి” అని డా. నెలవల విజయశ్రీ డిమాండ్ చేశారు.

### పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్‌ను

# సద్వినియోగం చేసుకోండి

## • మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 17:** గోరంట్ల మండలంలో మంజూరైన హౌసింగ్ పథకంలో భాగంగా పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ కార్యక్రమంను ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమం జౌళి, వస్త్ర పరిశ్రమ శాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి కోరారు. సోమవారం పులేరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త బయన్న పల్లి గ్రామంలో పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా ఇల్లు నిర్మించుకొనుటకు స్థలం ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయు కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్ , కొత్త బయన్న పల్లి వెంకటరమణప్ప, మరెడ్డి పల్లి నరసింహులు మాజీ సర్పంచ్ తిప్పన్న, డీలర్ రామచంద్రా రెడ్డి, డీలర్ గంగాధరపప్ప, డిష్ శ్రీనివాసులు, జైపాల్, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గౌనివారిపల్లిలో

## 72 వ అఖిల భారత సహకార పతాక ఆవిష్కరణ



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 17 :** గోరంట్ల మండలం లోని గౌనివారిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72 వ అఖిల భారత సహకార పతాక ఆవిష్కరణ కార్యక్రమం సహకార సంఘం చైర్మన్ రవి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల సముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ, అశ్వర్థరెడ్డి, కోరేవాండ్లపల్లి బాబు రెడ్డి,రంగప్ప, కె. రామచంద్రప్ప, సొసైటీ స్థల దాత మోహనరెడ్డి, ఎస్‌డి ఎల్‌సిఓ నారాయణమూర్తి, సూపర్ వైజర్ యశోదమ్మ, గోవిందరెడ్డి, గౌనివారిపల్లి సిఈఓ సాయిరాం, సోమఘట్ట సిఈఓ శంకర్, సొసైటీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి అక్షరజ్యోతి శిక్షణా కేంద్రంలో విద్యా సామగ్రి పంపిణీ



**గోరంట్ల - సూర్య వాస్తవం నవంబర్ 17:** పట్టణం లోని శ్రీ సత్యసాయి అక్షరజ్యోతి శిక్షణా కేంద్రం పులేరు రోడ్డులో సోమవారం ప్రశాంతి గ్రామ్ పుట్టపర్తికి చెందిన స్వర్గీయ శ్రావణమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, అట్టలు. పెన్నులు తదితర విద్యా సామగ్రి తో పాటు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఒక పాకెట్ బియ్యం స్నేహితులైన దామోదర్, నరేష్, భవాణి, సాయిజ్యోతి, సాయిలీల, తదితరులు సెంటర్ నిర్వహకులైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతైన దేవాంగం జగదీశ్వర్ ప్రధానో పాధ్యాయులు ద్వారా పంపిణీ చేశారు. దాతలకు నిర్వహకులు పిల్లలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## గుత్తి మున్సిపాలిటీలో సమస్యలపై ఫిర్యాదు



**గుత్తి - సూర్యవాస్తవం, నవంబర్ 17:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పట్ల ప్రజా ఫిర్యాదుల దినో త్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్ట ణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప అధ్యక్షత న స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థను,వీధిలైట్ల ను, పైపులైన్ల లీకేజీలను పునరుద్ధరిం చాలంటూ మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు టీ తిమ్మారెడ్డి, మహిళా నాయకురాలు హేమలత, మాజీ పట్టణ ప్రధా న కార్యదర్శి ఆర్ నారాయణ, సీనియ ర్ నాయకుడు సంజీవ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నూర్ హసన, ప్రేమ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ఢీ కొన్న కారు

### - వృద్ధుడు మృతి



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 17:** గోరంట్లు బూదిలి రహదారిలో రోడ్డు దాటుతున్న వృద్ధుడిని కారు ఢీకొనడంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు మండలం లోని బూదిలి తండాకు చెందిన రైతు శంకర్ నాయక్ అలియాస్ గోపే నాయక్ ( 74) అను వ్యక్తి తన పొలంలో పండించిన వరి పంటను కోయించి, వడ్లను గోరంట్ల ప్రధాన రహదారిపై అర పోశాడు. అయితే సోమవారం ఉదయం చలి ఎక్కువ ఉండటంతో చలి మంట వేసుకోవడానికి గడ్డి తీసుకొని రోడ్డు దాటుతుండగా బెంగళూరు నుండి గోరంట్ల వైపుకు వస్తున్న పెరుమాళ్ళ పల్లికి చెందిన ఉమా శంకర్ కారు డీ కొనడంతో రైతు శంకర్ నాయక్ అలియాస్ గోపే నాయక్ (74) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఐబొమ్మ బంద్

- నిందితుని హార్డ్‌డిస్క్‌లో 21 వేల సినిమాలు
- బెట్టింగ్ యాప్‌ల ద్వారా రూ. 21కోట్లు
- హైదరాబాద్ సిపి విసి సజ్జనార్

**హైదరాబాద్, సూర్య వాస్తవం:** పైరసీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఐ బమ్మ ఎట్టకేలకు బంద్ అయింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐ బమ్మ పైరసీ రాకెట్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు ఛేదించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టాన్ని కలిగించిన ఈ కేసులో ప్రధాన నిందుతుడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు కీలక విషయాలు రాబట్టారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సిసిసిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి, నాగార్జున, దిల్‌రాజు, నరేశ్‌బాబు, పలువురు పోలీస్ అధికారులతో కలిసి హైదరాబాద్ సిపి విసి సజ్జనార్ వివరాలను వెల్లడించారు. ఎవరో సమాచారం ఇస్తే ఇమ్మడి రవిని అరెస్టు చేయలేదని, పోలీసులే కష్టపడి నిందితుడిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారని స్పష్టం చేశారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టిఎఫ్‌సిసి) యాంటీ-వీడియో పైరసీ సెల్‌నుంచి ఫిర్యాదు అందిందన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేయడంతో సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.



2010లో వెబ్‌సైట్ డెవలప్‌మెంట్‌లో ప్రత్యేకత సాధించిన రవి 'ఈఆర్ ఇన్‌ఫోటెక్' అనే పేరుతో వెబ్‌సర్వీసెస్ సంస్థను స్థాపించాడు. ఆన్‌లైన్ కంటెంట్ పెరగడం, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ప్రజాదరణను గమనించాడు. ఆన్‌లైన్‌లో స్ట్రీమింగ్‌కు అధిక డిమాండ్‌ను చూసి ఉచితంగా నాణ్యత గల సినిమా వెబ్‌సైట్‌ను సృష్టించాడు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లతో చేతులు కలిపాడు. కోవిడ్-19లో లాక్‌డౌన్ సమయంలో ప్రజలు ఇళ్లకు పరిమితంకావడంతో, థియేటర్లు మూతపడ్డాయి. కొత్త సినిమాలు చూడాలంటే అనేక ఒటిటి ప్లాట్‌ఫామ్స్‌కు సబ్‌స్క్రైబ్ చేయాల్సి వచ్చింది. అదే అదునుగా 2019లో ఐ బమ్మ, 2022లో బప్పమ్ అనే రెండు వెబ్‌సైట్లను సృష్టించాడు. అందులో అనధికారింగా సినిమాలను అప్‌లోడ్ చేసేవాడు. ఈ వెబ్‌సైట్‌లో కొత్తగా విడుదలైన థియేట్రికల్, ఒటిటి చిత్రాలను హెచ్‌డి నాణ్యతతో ఉంచేవాడు. నిందితుడు 56 వెబ్‌సైట్ల ద్వారా అక్రమంగా పైరసీ సినిమాలను ఫ్రీగా చూపిస్తూ దాదాపు 56 లక్షల మంది డేటాను తస్కరించాడు. ఆ డేటాను సైబర్ నేరస్తులకు విక్రయించాడు. పైరసీల ద్వారా రూ.21కోట్లు సంపాదించాడు. బిఎస్‌సి కంప్యూటర్ పూర్తిచేసిన రవి 2022కు ముందు ఓ ముస్లిం అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు 2022లో భారత పౌరసత్వాన్ని వదులుకున్న రవి.. అదే సంవత్సరం దాదాపు రూ.80 లక్షలు చెల్లించి కరేబియన్ పౌరసత్వాన్ని తీసుకున్నాడు. పోలీసులకు చిక్కకుండా నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్‌తోపాటు వివిధ దేశాల్లో భౌతిక సర్వర్లను ఏర్పాటు చేశాడు. 900కుపైగా వెబ్‌సైట్లను సృష్టించాడు. రవికి సహకరించిన నెల్లూరుకు చెందిన దుద్దెల శివాజీ, పుణేకు చెందిన సుసర్ల ప్రశాంత్‌ను సెప్టెంబర్ 24న పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అవసరమైతే ఇడి, సిబిఐ సహకారం తీసుకుంటామని సీపీ తెలిపారు. పైరసీని ప్రొత్సహించొద్దని సిపి కోరారు.



# స్పిన్‌కు టపటపా..

- స్వల్పలక్ష్య ఛేదనలో టీమిండియా ఘోరవైఫల్యం
- లక్ష్యం 124, భారత్ 93 ఆలౌట్
- సఫారీ స్పిన్నర్ సైమన్ హార్మర్ మాయ
- తొలి టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం



గత ఏడు టెస్టుల్లో ఆరు పరాజయాలు. గత 15 ఏండ్లలో భారత గడ్డపై ఒక్క టెస్టు విజయం సాధించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల వెనుకంజ. అయినా, ఈడెన్‌గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికా అద్భుతం చేసింది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. ఆతిథ్య భారత్‌కు స్పిన్ స్ట్రోక్ ఇచ్చి.. 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఛేదనలో భారత్ 93 పరుగులకే కుప్పకూలింది. రెండు టెస్టుల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0తో ముందంజ వేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల ఆధిక్యం సాధించిన భారత్.. 30 పరుగుల తేడాతో మ్యాచ్‌లో ఓటమి చవిచూసింది.

**కోల్‌కతా :** ఈడెన్‌గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికా అద్భుతం చేసింది. ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21), లెఫ్టార్మ్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ (2/37), పేసర్ మార్కో యాన్సెన్ (2/15) మ్యాజిక్‌తో భారత్‌తో తొలి టెస్టులో దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో మెరుపు విజయం సాధించింది. 124 పరుగుల ఛేదనలో భారత్ 35 ఓవర్లలో 93 పరుగులకు కుప్పకూలింది. వాషింగ్టన్ సుందర్ (31, 92 బంతుల్లో 2 ఫోర్లు), అక్షర్ పటేల్ (26, 17 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (18, 26 బంతుల్లో 2 ఫోర్లు) మెరిసినా.. భారత్‌ను ఓటమి నుంచి తప్పించలేదు. అంతకుముందు తెంబ బవుమా (55 నాటౌట్, 136 బంతుల్లో 4 ఫోర్లు) వీరోచిత అర్ధ సెంచరీతో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 153 పరుగులు చేసింది. టెయిలెండర్ కార్బిన్ బాచ్ (25, 37 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) మ్యాచ్‌ను మలుపు తిప్పే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఎనిమిది వికెట్లతో మాయ చేసిన సైమన్ హార్మర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

**స్పిన్ స్ట్రోక్ :** భారత్ లక్ష్యం 124 పరుగులు. సఫారీ శిబిరంలో ఇద్దరే స్పిన్నర్లు. తొలి ఇన్నింగ్స్‌లో కేశవ్ మహరాజ్ పెద్దగా ప్రభావం చూపించలేదు. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా మారినా.. మనోళ్లు కొట్టేస్తారనే దీమా. కానీ పేసర్ యాన్సెన్ కొత్త బంతితో ఓపెనర్లు ఇద్దరినీ సాగనంపి భారత ఆత్మవిశ్వాసం దెబ్బతీశాడు. జైస్వాల్ (0), రాహుల్ (1) వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించారు. ధ్రువ్ జురెల్ (13), రిషబ్ పంత్ (2)లను సైమన్ హార్మర్ వెనక్కి పంపాడు. 38/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న భారత్‌ను వాషింగ్టన్ సుందర్ (31), రవీంద్ర జడేజా (18) ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 26 పరుగులు జోడించి ఆశలు రేకెత్తించింది. సుందర్ క్రీజులో పాతుకుపోగా.. జడేజా స్కోరు బోర్డుకు ముందుకు నడిపించాడు. కానీ జడేజాను హార్మర్.. మార్‌క్రామ్ మాయకు సుందర్ పడిపోయారు. 72/6తో భారత్ ఓటమి కోరల్లో చిక్కుకుంది. ఈ సమయంలో అక్షర్ పటేల్ (26)పైనే ఆశలు నెలకొన్నాయి. కేశవ్ మహరాజ్‌పై ఎదురుదాడి చేసిన అక్షర్ పటేల్.. ఓ ఫోర్, రెండు సిక్సర్లు బాదాడు. అదే ఓవర్లో మరో సిక్సర్‌కు ప్రయత్నించి బవుమాకు క్యాచ్ ఇచ్చాడు. సిరాజ్ తొలి బంతికే నిష్క్రమించగా 35 ఓవర్లలో భారత్ 93 పరుగులకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వీప్ షాట్ ఆడుతూ మెడ గాయానికి గురైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఛేదనలో బ్యాటింగ్‌కు రాలేదు. గాయం తీవ్రత దృష్ట్యా గిల్‌ను ఆసుపత్రికి తరలించారు.

**బవుమా అజేయ అర్ధ సెంచరీ :** ఓవర్‌నైట్ స్కోరు 93/7తో మూడో రోజు ఉదయం బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా.. అప్పటికి 63 పరుగుల ముందంజలోనే నిలిచింది. చివరి మూడు వికెట్లను త్వరగా పడగొడితే.. భారత్ రెండెంకల లక్ష్యాన్ని ఛేదించే అవకాశం ఉండేది. కానీ ఉదయం సెషన్‌ను అక్షర్ పటేల్ బౌలింగ్‌తో మొదలెట్టిన బారత్.. రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్‌లను ప్రయోగించింది. తొలి రెండు రోజులు గొప్పగా మాయ చేసిన స్పిన్నర్లు.. మూడో రోజు తేలిపోయారు. జడేజా 7 ఓవర్లలో 21 పరుగులు సమర్పించుకున్నాడు. కుల్‌దీప్ యాదవ్‌ను టెయిలెండర్ కార్బిన్ బాచ్ లక్ష్యంగా చేసుకుని బౌండరీలు బాదాడు. అక్షర్ పటేల్ ఒత్తిడి పెంచలేకపోయాడు. ఫలితంగా స్ట్రయిక్ రొటేషన్‌తో బవుమా, బాచ్‌లు పరుగులు పిండుకున్నారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 44 పరుగులు జోడించింది. ప్రతికూల పరిస్థితుల్లో గొప్పగా రాణించిన బవుమా.. 4 ఫోర్లతో 122 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. సైమన్ హార్మర్ (7)తో కలిసి మరో 18 పరుగులు జోడించిన బవుమా.. అర్ధ సెంచరీతో అజేయంగా నిలిచాడు. మూడో రోజు ఉదయం సెషన్లో దక్షిణాఫ్రికా మరో 60 పరుగులు చేసింది. దీంతో భారత్‌కు సవాల్‌తో కూడిన 124 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ముగ్గురు స్పిన్నర్లు వికెట్ల వేటలో నిరాశపరచగా.. పేసర్లు బుమ్రా, సిరాజ్‌కు బంతిని అందించిన రిషబ్ పంత్ ఎట్టకేలకు లాంఛనం ముగించాడు. 54 ఓవర్లలో దక్షిణాఫ్రికా 153 పరుగులకు ఆలౌటైంది.

**స్కోరు వివరాలు :**

**దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : 159/10**

**భారత్ తొలి ఇన్నింగ్స్ : 189/10**

**దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ : 153/10**

**భారత్ రెండో ఇన్నింగ్స్ : 93/10**

## హైదరాబాద్ 121 ఆలౌట్



### జమ్మూకాశ్మీర్ ఆధిక్యం 324 పరుగులు

జమ్మూ : రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-డిలో జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌లో హైదరాబాద్ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో 121 పరుగులకే కుప్పకూలిన హైదరాబాద్.. 49 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సమర్పించుకుంది. కెప్టెన్ రాహుల్ సింగ్ (48) మినహా హైదరాబాద్ తరపున ఎవరూ రాణించలేదు. 39.2 ఓవర్లలో 121 పరుగలకు హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ కథ ముగిసింది. జమ్మూ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులు చేయగా. రెండో ఇన్నింగ్స్‌లో 275/4తో పటిష్ఠంగా నిలిచింది. ఓపెనర్ ఇక్బాల్ (50), విథ్రాంత్ శర్మ (45) రాణించగా ..అబ్దుల్ సమద్ (77 నాటౌట్), కన్హయ్య (82 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీలతో ఆడుతున్నారు. మరో రెండు రోజుల ఆట ఉండటంతో ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ ఓటమి నుంచి తప్పించుకోవటం అసాధ్యమే!.

## ప్రధానమంత్రి పర్యటన కవరేజి ఏర్పాట్లను సమీక్ష

**- రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్**

**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్యవాస్తవం, నవంబర్ 17:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా.. ఈ నెల 19న పుట్టపర్తికి విచ్చేయనున్న ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖుల పర్యటన కవరేజి ఏర్పాట్లను రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ కె. విశ్వనాథ్ సోమవారం సమీక్షించారు. ప్రధాని పర్యటన సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగే ప్రధాన ప్రజాసభకు సంబంధించిన మీడియా గ్యాలరీ, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సౌండ్ వ్యవస్థ మొదలైన ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు అవసరమైన అన్ని సాంకేతిక, లాజిస్టిక్ ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయో లేదో ఆయన అధికారులు నుండి వివరాల్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.విశ్వనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేపట్టిందని, మీడియా ప్రతినిధులు, ప్రజలు సౌకర్యవంతంగా కార్యక్రమం వీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమయపాలన, భద్రత, సాంకేతిక మౌలిక వసతుల అమలు విషయంలో విభాగాల సమన్వయం అత్యంత కీలకమని సూచించారు. సమీక్షలో సమాచార శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్, (జోన్-4) ఆర్.జె.డి.ఎస్. మహబూబ్ బాషా, ఒంగోలు ఆర్.ఐ.ఈ. శ్రీధర్ రెడ్డి, డి.ఐ.పి.ఆర్.ఓ. బాలకొండయ్య, ఏ.డి.లు పురుషోత్తం, మల్లికార్జున తదితర అధికారులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళ్లిన మైనార్టీల మృతి దురదృష్టకరం


**- వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాధ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి**



**కమలాపురం - సూర్యవాస్తవం, నవంబర్ 17:** సౌదీ అరేబియాలో దేవదర్శనానికి వెళ్లిన తెలంగాణకు చెందిన మైనార్టీలు 42 మంది ప్రమాదవశాత్తు బస్సు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కమలాపురంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. మక్కా మదీన యాత్ర ముస్లిం మైనార్టీలకు జీవిత ఆశయమని పేర్కొన్నారు.ఎంతో భక్తి ప్రపత్తులతో మక్కాను దర్శించుకుని మదీనా కు బస్సులో వెళుతుండగా బదర్ మదీనా ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్ ను బస్సు ఢీకొని 42 మంది తెలంగాణ మైనార్టీలు సజీవ దహనం కావడం అత్యంత దురదృష్టకర సంఘటన గాఆయన పేర్కొన్నారు ఇందులో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మృతి చెందడం కూడా చాలా ఆవేదన కలిగిస్తోందన్నారు. దైవ దర్శనానికి వెళ్తూ మృతి చెందిన హైదరాబాదుకు చెందిన 42 మంది ముస్లిం మైనార్టీల ఆత్మకు దేవుడు శాంతి ప్రసాదించాలని కోరారు.

## రాయచోటి పరిసరాల్లో పిచ్చికుక్కల బీభత్సం

**- చిన్నారులు, వృద్ధులకు భయం**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 17:** రాయచోటి సమీపంలోని చెన్నముక్కపల్లి గ్రామంలో పిచ్చికుక్కలు భయానకాండ సృష్టిస్తున్నాయి. రాజుల కాలనీలోని వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న ఈ కుక్కలు చిన్నారులు, వృద్ధులపై దాడి చేసే పరిస్థితి నెలకొంది. పిల్లలు బడికి వెళ్లలేని పరిస్థితి, వృద్ధులు ఇంటికే పరిమితమయ్యే పరిస్థితి నెలకొనడంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళనలోకి వెళ్లిపోయారు.ప్రతి రోజు రాత్రి భయంతో గడుస్తోంది. పిచ్చికుక్కల అరుపులు, పరుగులు మానవ జీవితాలకు ముప్పుగా మారాయి. ఎప్పుడు దాడి చేస్తాయోనన్న భయం ఎప్పటికప్పుడు వెంటాడుతోంది అంటూ స్థానికులు వాపోతున్నారు.అధికారులు ఇంకా స్పందించకపోవడం మరింత ఆగ్రహానికి దారితీస్తోంది. ఇంకెంతవరకు వేచి చూడాలి? ఎవరైనా గాయపడ్డాకనా చర్యలు? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పిచ్చికుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలని, కాలనీలో రక్షణ చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



# రాజకీయాలకు అతీతంగా ప్రజాపయోగ పనులు

- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి
- సేద్యం చేసే ప్రతి రైతుకి అందుబాటులో యూరియా బస్తాలు
- పొదలకూరు మండలం నల్లపాళెంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు, పొదలకూరు - సూర్య వాస్తవం, నవంబర్ 17:** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం నల్లపాళెంలో మీడియాతో మాట్లాడారు. రైతు సంక్షేమం, వ్యవసాయానికి అవసరమైన ఎరువుల పంపిణీ, సాగునీరు, గ్రామీణ రహదారుల మెరుగుదలపై ప్రభుత్వం ఎంతో కట్టుదిట్టంగా పనిచేస్తోందని తెలిపారు.ప్రజాపయోగ పనుల విషయంలో మాకు రాజకీయాలంటే సంబంధమే లేదు. మా ప్రభుత్వం కాలంలో ఒక్క చీమకైనా హాని తలపెట్టము. వైసీపీ హయాంలో మాదిరిగా నాయకులను, కార్యకర్తలను వేధించే సంస్కృతి మా దే కాదు అని స్పష్టం చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలకు యూరియా ఇవ్వకుండా వేధించారు. భూముల రికార్డులను కూడా ఇష్టారాజ్యంగా మార్చేశారు అన్నారు.సేద్యం చేసే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుబాటులో ఉంచాం. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎకరాకు 3 యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకున్నాము. ఎరువుల కొరత జాతీయ స్థాయి సమస్యే తప్ప, సర్వేపల్లి లేదా నెల్లూరు వరకే పరిమితం కాదు అని వివరించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి యూరియా కోసం జైలుకెళ్లాల్సిన అవసరమే లేదు. చేసిన పాపాలు చాలానే ఉన్నాయి. కొన్ని పాపాలకు ఇప్పటికే జైలు కూడా అయ్యింది అని ఆయన వ్యాఖ్యానించారు.ఇప్పుడు ఆయన నన్నూ, చంద్రబాబు నాయుడినీ, ప్రభుత్వాన్నీ తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు గానీ, రైతులకు అందుతున్న ప్రయోజనాలు గానీ ఆయన కళ్లకు కనిపించవు అని మండిపడ్డారు.రైతులకు ఉపయోగపడే డొంక రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇప్పటికే పలు రోడ్లకు నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.మేము ఎవరినీ జైలుకు పంపించటం, పైపులు ధ్వంసం చేయటం వంటి రాజకీయ పగలు పెట్టం. నల్లపాళెంలో సురేష్ రెడ్డి పొలాల్లో పైపులను ధ్వంసం చేయించినట్లుగా కాకాణి మాదిరి అమాయకులను వేధించే పని మాకాదు. చేతనైతే పేదలకు సాయం చేస్తాం అని సోమిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తలచిరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ నాయుడు, పిఏసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అడపాల సుధాకర్ రెడ్డి, పల్లారపు కృష్ణ, ఆదాల మురళీరెడ్డి గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ విధానంతో పేదలకు వైద్య సేవలు భారం

- నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, నవంబర్ 17:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంతో పేదలకు వైద్య వైద్య సేవలు భారం అవుతాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా నగరంలోని 18వ డివిజన్ పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం కార్పొరేటర్ ముంతాజ్,జిల్లా గ్రీవిన్స్ సెల్ అధ్యక్షులు భాకే హాబీబుల్లా ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి పేదలకు వైద్య విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారన్నారు. అన్ని జిల్లాలలో ఒక్కొక్క మెడికల్ కాలేజీ నిర్మించి విద్యార్థులు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలోకి తీసుకువచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని,వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ క్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్, వైసీపీ నాయకులు దాదు,ఖాజా,నూర్ మహమ్మద్, కాకర్ల శీనా పాల్గొన్నారు.

# మౌజన్, ఇమాంలకు వేతనబకాయిల విడుదల

- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాష



**మదనపల్లె - సూర్య వాస్తవం, నవంబర్ 17:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మౌజన్, ఇమాం లకు వేతన బకాయిలు విడుదల కావడంతో ఎమ్మెల్యే షాహహాన్ బాష హర్షం వ్యక్తం చేశారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మసీదుల్లోని మౌజన్, ఇమాంలకు గత ప్రభుత్వం బకాయిలతో పాడు వేతనాలు విడుదల చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు వేల మసీదులకు రూ. 90 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. ఇందులో అన్నమయ్య జిల్లాలోని 263 మసీదులకుగాను రూ.4.73 కోట్లు, మదనపల్లె నియోజకవర్గంలోని 33 మసీదులకు నెలకు ఒక్కొక్క మసీదుకు రూ. 15 వేల చొప్పున ఏడాదికి రూ. 1.80 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అనుభవం, ముందు చూపు కలిగిన ముఖ్యమంత్రి ఉంటే రాష్ట్రంలో సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయో, అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందో కూటమి ప్రభుత్వం పనితీరే నిదర్శనమన్నారు. పలమనేరులో మిస్బా అనే విద్యార్థికి స్థలం కేటాయిస్తూ న్యాయం చేసిన తెలుగుదేశం పార్టీకి, సిఎం నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మైనార్టీ పెద్దలు ఎమ్మెల్యేను దుశ్శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్, ఎస్.ఎం రఫీ, ఎస్.రెడ్డి షంషీర్, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ గౌస్ మొహిద్దీన్, మైనార్టీ నాయకులు ఇంతియాజ్, దాదు, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854